## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:57 | శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# "చింతా మధురవాణి"..!!

## నీవు చేస్తున్న బిజినెస్ లు ఏంటమ్మా..??

## ఝుమ్మని తుమ్మెద వేట..!!

ఝుమ్మనె మధుర వాణమ్మ వేట..!! శృంగార సారభౌములు తరించేనా..!!

బిజినెస్ పేరుతో ప్రజలను ముంచి...బ్యాంకాక్, థాయిలాండ్ లొ ఎంజాయ్ చేయడం ఏంటమ్మా.. రక్షకబటులకు గోవాలో.. ముంబైలో, మస్సాజులు చేయించటం ఏంటమ్మా..??

## మోసం గురూ!

నకిలీ చదువులు.. "ఎన్నారై కోట".. క్రింద నీ పిల్లలు ఇద్దరూ ఎంబిబిఎస్ చదవడం ఏంటమ్మా..?? ఎన్నారై కోట కింద రావడానికి ఏ నాయకుడికి మత్తుమందు చల్లావమ్మా..??

నీ తమ్ముడు పవన్ పనిచేస్తున్నది "కువైట్ లో" ప్రతి రెండు నెలలకు ఒకసారి బ్యాంకాక్, థాయిలాండ్ లో..!! మీరిద్దరూ ఏం బిజినెస్లు చేస్తున్నారమ్మా..??

చింతా మధురవాణి మీద.. పొట్టిపాటి పవన్ కుమార్ మరియు వీరి బినామీలు, వారికి సంబంధించిన ఆస్తులు పై త్వరలో ఇంటలిజెన్స్ ఎంక్వయిరీ..??

మిగతాది 2లో




## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో

# ఓట్ల తొలగింపు

- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18 :**
కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు.

02



# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

» తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

**హైదరాబాద్,సెప్టెంబర్18 :**
భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్





పాలసీ డ్రాఫ్టను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు.

మిగతాద్ది 2 లో



# నేపాల్

## శాంతిస్థాపనకు మద్దతు

### నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్18(ఆర్ఎన్ఎ):**
నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు.

2 లో



## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

### - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:**
నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు.

# "చింతా మధురవాణి"..!!

## నీవు చేస్తున్న బిజినెస్ లు ఏంటమ్మా..??

**అన్నమయ్య ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 18 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట పంచాయితీ సంజీవపురం గ్రామానికి చెందిన చింతా రామ సుబ్బా రెడ్డి భార్యచింతామదురువాణి వీరు రైల్వే కోడూర్ న్యూ కృష్ణానగర్ లో కాపురం ఉంటూ మధు ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ కంపెనీ స్టార్ట్ చేసి ప్రజలకు, నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి డబ్బులు తీసుకుని పొంతన లేని సమాధానాలు చెప్పుతూ తీసుకున్న ప్రతి ఒకరికి డబ్బులు యువకుండా కల్లి బుల్లి మాటలు చెబుతూ కాలం ఎల్లబోస్తూ వచ్చింది.. అదేవిధంగా బ్యాంకులను, ఉపాధ్యాయులను, ఫీలింగ్ స్టేషన్ వాళ్ళని, రక్షకబటుల్ని, మరియు ట్రావెల్స్ వాళ్లని అంతేకాక తన ఇంటికి వచ్చిన వాళ్ళని మత్తుకు బానిస చేసి వారిని తను గుప్పెట్లోకి తీసుకొని భయభ్రాంతులను చేయడం.. డబ్బులు ఇచ్చినవారు మధురవాణి ఇంటి వద్దకు వస్తే మీరు సచ్చిపోండి మీ ఇన్సూరెన్స్ తో మీ అప్పులు కట్టుకోండి.. అంటూ వాదించడం.. వీరి పిల్లలు చదువుతున్నది ఎంబీబీఎస్ ఎన్ఆర్ఐ కోటాలో ఎంత మంది ప్రాణాలు తీయడానికి వీళ్ళ పిల్లల్ని నకిలీ చదువులు చదివిస్తున్నది, వీళ్లు ఎంబిబిఎస్ చదువుతున్న పిల్లలు ఇంటికి డబ్బులు అడగడానికి వచ్చిన వారిపై వాళ్ళ ఇంటిలోని కుక్కలు వదలడం, పెద్దలు ముసలివారని చూడకుండా వారిపై చేయి చేసుకోవడం వీరి కొడుకు చింత సాయి పూర్ణిస్.. కూతురు చింత మైతిలి.. వీళ్ళిద్దరికి కూడా ఎంత మంచి సంస్కారాన్ని నేర్పవమ్మా అంటూ "ఆవు కంచిన మేస్తే దూడగట్టును మేస్తుందా" అనే సామెత లాగా ఉంది అంటూ డబ్బులు ఇచ్చిన వారు మరియు ప్రజలు చెప్పుకొస్తున్నారు పుట్టి పాటి పవన్ కుమార్ అక్క అందర్నీ ముంచి సంపాదించిన డబ్బులతో రెండు నెలలకొకసారి బ్యాంకాక్, థాయిలాండ్ కు ట్రిప్పులు వేస్తూ అక్క దోచిపెట్టిన సొమ్ము మొత్తం బినామీ పేర్ల మీద" సద్ది" తనకేమీ తెలీదు అన్నట్లుగా" పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగినట్లు సామెత లాగా" మరల కువైట్ కి వెళ్లడం అక్కడినుండి ఇండియాకు వచ్చేయడం జరిగినది, తన తల్లేనటువంటి పొట్టిపాటి వరమ్మ 20 సంవత్సరాలు వయసు లోపల ఉన్న పిల్లవాడు అని చూడకుండా తన సొంత బంధువులు మీదనే నా చెయ్యి పట్టుకున్నాడు అని పోలీస్ స్టేషన్లో అడ్డమైన కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని బాధ్యులు మరియు ప్రజలు చెప్పుకొచ్చారు వీరి కుటుంబం మొత్తం కలిసి ఇంకా ఎంతమంది సంసారాలని వాళ్ళ ధన దాహం కోసం పొట్టన పెట్టుకుంటారు అంటూ చెప్పుకొచ్చారు పెట్రోల్ బంక్ యాజమాన్లు మరియు టీచర్లుని, జిమ్ బాయ్స్ ని ఆఖరికి బడ్డీ కొట్టి వారిని కూడా వదలకుండా సర్వం స్వాహా చేసిన మధురవాణి అంటూ చెప్పుకొచ్చారు, ఇటువంటి కుటుంబాన్ని ఇంటెలిజెన్సీ ఎంక్వయిరీ గానీ, సిట్ ఎంక్వయిరీ గాని, వెయ్యాలని బాధ్యత కుటుంబాలు కోరుతున్నాయి.. కానీ వీరి పైన ఇప్పటికే రైల్వే కోడూరు లోనూ, అనంతపూర్ లోనూ కేసులు బుక్ అయినందున ఆ కేసులకు మధురవాణి మరియు పొట్టి పాటి పవన్ కుమార్ బినామీ దారుల పైన అతి త్వరలో ఇంటిలిజెన్సీ ఎంక్వయిరీ జరుగుతుందని సమాచారం..? ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, బాధితులు ఆనందం వ్యక్తం చేయడం.. త్వరలో అనంతపూర్ వాళ్లకి జరిగిన అన్యాయాన్ని అక్కడ మధురవాణి వాళ్ళ భర్త ను జైల్లో పెట్టినప్పుడు టీచర్ల యూనియన్ లీడర్లు వాళ్లకి సూరిటీలు గా ఉండడం వీరిలో ఎంతమంది వీళ్ళకు బినామీలుగా ఉన్నార.!! వీళ్లందరిపై ఎంక్వయిరీ..? మరో శీర్షికలో పూర్తి వివరాలతో మీ ముందుకు వస్తున్న జనసముద్రం న్యూస్...

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

మొదటిపేజీ తరువాయి
ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ ప్రక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతాంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు.

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

- మహనీయుల చరిత్రలను తెలియచేయండి
- సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణలో ఈటెల



**హైదరాబాద్,సెప్టెంబర్18 :** పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువలు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు. స్వయంపాలన కోసమే తాము 20 ఏళ్లలో ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచామని గుర్తు చేసుకున్నారు. . ఈ ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవద్దని, అవి మన ఇంటి గడపను కూడా తట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలను స్థాపించడం, జయంతులు, వర్ధంతులు చేసుకోవడం కేవలం దండ వేయడానికి మాత్రమే కాదని, వారి చరిత్రను భావితరాలకు అందించడం కోసమని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తుచేస్తూ, భారత స్వాతంత్ర్యం కోసం లక్షల మంది చేసిన పోరాటాలను, త్యాగాలను ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడుతూ, ఆయన గొప్ప మేధావి అని, తన ప్రాణం భారత జాతి విముక్తి కోసమేనని పోరాడారని ప్రశంసించారు. భారతదేశంలో సాధ్యం కాకపోవడంతో వేరే దేశానికి వెళ్లి 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు.

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

మొదటిపేజీ తరువాయి
ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

మొదటిపేజీ తరువాయి
సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

## బంగ్లా చొరబాటుదారులకు అండ ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం

**- రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా**

ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు- సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీ-వల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు కలెక్టర్‌తో మాట్లాడిన కెటిఆర్

**- రైతులకు అన్యయం చేస్తే మరో లగచర్ల అంటూ హెచ్చరిక**

రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు మారుస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. అలైన్‌మెంట్‌ను మార్చి రోడ్డు నిర్మాణం చేపడితే మరో లగచర్ల ఘటన రిపీట్ అవుతుందని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కేటీఆర్ హెచ్చరించారు . గతంలో ఆమోదించిన రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం అలైన్‌మెంట్‌ని మార్చి సర్వే నెంబర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, గతంలో నిర్మించ తలపెట్టిన మార్గంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండటంతో అలైన్‌మెంట్‌ను మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలైన్‌మెంట్ మార్పుతో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారు. ఈ విషయంపై వారం రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేశారు అన్నదాతలు. అధికారులు తమను పట్టించుకోవడం లేదని కేటీఆర్‌ను కలిశారు. మోమిన్‌పేట మండల గ్రామాల రైతులు. అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఫోన్‌లో మాట్లాడారు కేటీఆర్. పేద రైతుల భూములను గుంజుకొని వారికి అన్యాయం చేస్తే మరో లగచర్ల ఘటన చోటు చేసుకుంటుందని కలెక్టర్‌ను హెచ్చరించారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి
జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18





మహబూబాబాద్, జిల్లా సిరోల్ మండలంలో పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని బాలుర, బాలికల వసతి గృహాలను ,విద్యార్థులకు సంబందించిన స్టడీ మెటీరియల్ ను, చుట్టూ పరిసరాలు పరిశీలించారు. చుట్టుప్రక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర వాటిని తనిఖీ చేసారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థుల్లో పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై పట్టు సాధించేలా కంప్యూటర్ విద్యనూ బోధించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల జీవిత ఆశయ వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠ్యాంశాలలోని వివిధ అంశాలపై కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మెరుగైన విద్యాప్రమాణాలు అందించేందుకు తీసు కుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని అందుకోసం పాఠశాల ప్రాంగణంలో అనువైన స్థలాలను గుర్తించి చదును చేసి వాడుకలోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు శ్రమించాలన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవమని, విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట సీరోల్ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ పున్నంచందర్, ఈ ఎన్ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ సంతోష్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారి, ఆర్.ఐ లు సుమతి, శ్రావణి, గ్రామ పాలన అధికారి వీరస్వామి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి కార్పొరేటర్ మేకల సునీత

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18



అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ లో 10 లక్షల రూపాయల తో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆమె గురువారం సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా సన్మానం

జనసముద్రం సెప్టెంబర్ 18



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే గారు ప్రభుత్వ విప్పు ఆది శీనన్న గారి కి జన్మదిన శుభాకాంక్షలు ఆయురారోగ్యంతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామికి పూజలు జరిపించ్చరు ఇట్టి కార్యక్రమంలో రాచర్ల తిమ్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీ పరిగెల రవీందర్ గుప్తా గారు అలాగే బాక్రుపల్లె తండా ఇంచార్జ్ రామ్సింగ్ నాయక్ గారు అలాగే తిమ్మాపూర్ సేవాలాల్ తండా రమేష్ నాయక్ గారు అలాగే డాక్టర్ జగ్గీర్ దేవేందర్ ముదిరాజు గారు అలాగే ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాస్ ముదిరాజ్ గారు కలిసి పూలమాలతో శాలువతో సత్కరించడం జరిగింది. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు

# బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు రెడీమేడ్ దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18



మహబూబాబాద్ జిల్లాలో ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి విద్యార్థులకు మహబూబాబాద్ కు చెందిన దాత సహకారంతో టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ చేతుల మీదుగా రెడీమేడ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ లు మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణానికి చెందిన దాత సహకారంతో మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెడీమేడ్ దుస్తులు పంపిణీ చేస్తున్నామని అందులో భాగంగానే ఈరోజు బ్రాహ్మణపల్లి పాఠశాలలో దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాల వాతావరణం, పిల్లల క్రమశిక్షణ, హాజరు శాతం చాలా బాగుందని అన్నారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటే తప్పకుండా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఈ పాఠశాలకు మా వంతు సహకారము అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మహబూబాబాద్ చెందిన దాతకు,పాఠశాలకు వచ్చి దుస్తులు పంపిణీ చేసిన మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాసుల అజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.18) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలో కాసుల అజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,లోకదాసు ఉప్పలయ్య,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,మాజీ వార్డు సభ్యులు తుమ్మల నరసింహారెడ్డి,ఎలుగుల నరేందర్,నాని,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న జన్మదిన సందర్భంగా

జనసముద్రం సెప్టెంబర్18 ఎల్లారెడ్డిపేట





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు ఆధ్వర్యంలో గౌరవనీయులు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.స్థానిక పాత బస్టాండ్ లో కేక్ కట్ చేసి. సివిల్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాయబ్ భాయ్. జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి. దండు శ్రీనివాస్. బుచ్చలింగ్ సంతోష్ గౌడ్. బండారి బాల్రెడ్డి. నంది కిషన్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ యూత్ ఉపాధ్యక్షులు కొండేరాజు. సిరిపురం మహేందర్. వంగ మల్లారెడ్డి. ఇమామ్ భాయ్. లాలా భాయ్.గుర్రపు రాములు. సోషల్ మీడియా ఇలియాస్ బాబా. గంట వెంకటేష్ గౌడ్. కదిరే శ్రీనివాస్ గౌడ్. రామ్ సింగు మిరియా కార్ చందు. షేక్ నవాబ్. గంట అంజా గౌడ్ మూర్తి వెంకటేష్. ఎల్లయ్య. పుల్లయ్యగారీ తిరుపతి రమేష్ నాయక్. ప్రతాప్ రెడ్డి. రవి గుప్తా. బాప్ రెడ్డి. ఎల్లయ్య ముద్రకోల్లా సాయి ప్రేమ్.వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు రాజన్నపేట గ్రామ అధ్యక్షులు సుదమల్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

● ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 18 జన సముద్రం జిల్లా ప్రతినిధి



స్వస్తి నారి....స్వస్తి పరివార్ అభియాన్ మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఖిలగడ్డ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.. మహిళలు కుటుంబ బాధ్యతలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రాల్లో సైతం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలిక చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్,ప్రోగ్రామ్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్ , వైద్యాధికారి సంతోష్, మైనార్టీ నాయకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత టెక్నికల్ కోర్సుల్లో ప్రావీణ్యం సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 18 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు గురువారం సర్టిఫికేట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై, విద్యార్థులకు సర్టిపికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల కరీంనగర్ రహదారి నుంచి కేవలం 850 మీటర్ల దూరంలో టిఆర్ నగర్ వద్ద రూ.5 కోట్లతో ఐటిఐ నూతన భవనాన్ని ఏర్పాటు చేశామని,దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగ భద్రత ఉండే టెక్నికల్ కోర్సుల్లో ఎప్పటికప్పుడు అధునిక టెక్నాలజిని నేర్చుకుని నిలదొక్కు కోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం అంతట టెక్నికల్ ఉన్న వర్కర్స్ కొరత ఉందన్నారు. కావున యువత అంతా ఒకే మూస పద్దతిలో ఉండే ఉద్యోగాలే కాకుండా టెక్నికల్ రంగాల్లో ఉండే వారికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుందని, అలాంటి టెక్నాలజీ ని నేర్చుకుని ముందుకు వెళ్లితే భవిష్యత్తు ఉంటుందన్నారు. బయటి దేశాలకు పోయి లెబర్ పని చేసే కంటే స్వంత ఊళ్లో టెక్నికల్ విద్యను నేర్చుకుని పని చేసుకుంటే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. మీ ఆసక్తిని బట్టి నూతన అవిష్కరణలపై దృష్టి పెట్టాలని, కాలానికి అనుగుణంగా అప్గ్రేడ్ అయితేనే పోటీ ప్రపంచంలో తట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

# క్షమాపణ లేకుంటే ఉద్యమం

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 18:



ములుగు జిల్లా కలెక్టర్‌పై బీఆర్ఎస్ నేత గూడవర్తి నరసింహమూర్తి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు గట్టిగా ఖండించారు. వెంకటాపురంలోని అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో, పంట నష్టపరిహారం అందించిన కలెక్టర్‌ను విమర్శించడం సరికాదని, సింజెంటా కంపెనీ నకిలీ విత్తనాల వల్ల 900 మంది రైతులు నష్టపోయి, ముగ్గురు రైతులు మరణించిన ఘటనను ఎత్తిచూపారు. నరసింహమూర్తి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, జిల్లా నాయకులు మన్య సునీల్, బాలసాని వేణు, మద్దు కూరి ప్రసాద్, జల్లి గంపల కళాధర్, చిట్టెం సాయి, విక్రమ్, సీతాదేవి, పుష్పలత హాజరయ్యారు.

# ఆరోగ్యంతో చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం ..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మండలం అనాజిపురం గ్రామానికి చెందిన బాత్క నవీన్ కుమార్ అనారోగ్య కారణంతో చనిపోవడంతో అనాజిపురం గ్రామ వాస్తవ్యులైన శిల్పి గ్రూప్ అధినేత శ్రీ పన్నాల సుభాషిని – వెంకట్ రామ్ రెడ్డి నవీన్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండలం కార్యదర్శి బోల్లపల్లి అశోక్ ,మాజీ వార్డ్ మెంబర్లు... గోగు శ్రీనివాస్, వెలిశాల క్రిష్ణ, శ్రీరామ్ బాలకృష్ణ, గ్రామ నాయకులు బిట్టు సుధాకర్, ఎండి షానూర్, తేల్జీర వెంకటేష్, ఎండి రహీం, ఎండి నజీర్, బజీర శివకుమార్, ముంత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో పెప్సికో గ్లోబల్ ఇండియా బృందాల పర్యటన

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.18) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రం కొండమడుగు,గూడూరు గ్రామాలో పెప్సికో గ్లోబల్ ఇండియన్ బృందాలు పర్యటించారు.ఈ సందర్భంగా ఆ సంస్థకు చెందిన సీఈవోలు స్వయంగా వారి బృందంతో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి,కొంత సేపు పలు విషయాలపై చర్చించి పలు విషయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెప్సికో గ్లోబల్ సీఈవో రామన్ లగుర్త,పెప్సికో ఇండియన్ సిఈవో జాగృత్ కోటేచా పలువురు ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్నీరుద్,దక్షిణాది అధిపతి,తిరుపతి తెలంగాణ ఏఎస్ఎం.మధు ఏరియా ఇంచార్జులు సీలివెరీ రాజు,అబ్దుల్ రెహమాన్,రాజు,వహీద్ తరితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా సైబర్ వారియర్లు పని చేయాలి

- **జిల్లాలో సైబర్ కేసులలో ప్రతిభ కనబరిచిన వారియర్లకు ప్రోత్సాహకాలు. ప్రశంస పత్రాలు అందజేత**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్18**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్‌లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో కృషి చేసినసైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, శ్రీకాంత్ డిస్ట్రిక్ట్ సైబర్



క్రైమ్,రాజశేఖర్ వేములవాడ రూరల్, వెంకటరమణ సిరిసిల్ల టౌన్ , లకు ప్రశంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందించిన జిల్లా ఎస్పీ . ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... సైబర్ క్రైమ్ దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమని,భవిష్యత్‌లో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్కరించేలా సైబర్ వారియర్లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు,NCRP potral గాని,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు శ్రీనిధి పాఠశాల విద్యార్థుల ఎంపిక

**జన సముద్రం న్యూస్ మధిర:**




ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న (17-09-25) న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్‌లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు డి నాగ అఖిల్, బి ఉదయ్ శ్రీ, ఎస్.బాల పౌర్ణిక, ఉత్తమ ప్రతిభ కనబరిచి, 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా తరపున ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా జట్టులో ఆడనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమావేశంలో విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల సెక్రటరీ %ఢ% కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి. అంజన బాబు గారు, డైరెక్టర్ సిహెచ్ చందు గారు విద్యార్థులు కృషి, పట్టుదలతో విజయాలు వరిస్తాయని అన్నారు. అలాగే పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు గారు, పి.డి ప్రవీణ్ కుమార్ గారు, మరియు పి.ఇ.టి కరిష్మ గారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహర్షి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దోమతెరల పంపిణీ.

**జన సముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 18.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం లోని కొత్తూరు కాలనీ, మద్దులగూడెంబి2 గ్రామాలలో గురువారం నాడు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలతో దాదాపు 100 కుటుంబాలకు దోమతెరలను మహర్షి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తోలెం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తోలెం శ్రీనివాసరావు మాట్లాడుతూ దోమల కారణంగా మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులతో



బాధపడుతున్నామని గ్రామస్థులు కోరడంతో హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించామన్నారు. పెద్ద మనసుతో సహకరించిన హెచ్ టు హెచ్ చారిటబుల్ సంస్థకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ రవినాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దోమతెరల పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహకారమందించిన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (విద్యుత్ శాఖ) పి.వెంకటలక్ష్మి, డివిజనల్ ఇంజనీర్,లిఫ్ట్ ఇరిగేషన్ (విద్యుత్ శాఖ) జి ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు. దోమ తెరలను ఉపయోగించి దోమకాటు బారినపడకుండా గ్రామస్థులు జాగ్రత్త పడాలని కోరారు. గ్రామస్థులు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్, మహర్షి స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగబోయిన సతీష్, క్రాంతి కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువత చేతిలో దేశ భవిష్యత్తు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18 :**



మెట్ పల్లి పట్టణంలోని ఐక్యుమైండ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌరవ దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా: రఘు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ చాయ్ వాలా నుండి దేశప్రధాని గా ఎదిగిన తీరు యువత అందరికి ఆదర్శం భారతదేశాన్నీ ప్రపంచ పటంలో సమున్నతంగా తీర్చిదిద్దే మన ప్రియతమ ప్రధాని మోడీ స్ఫూర్తితో యువత అందరూ గొప్ప లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని చేరుకోవాలని కోరారు, నైపుణ్య శిక్షణతో ముందుకు సాగాలని, యువత,విద్యార్థుల విషయంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కూడా ఎల్లప్పుడు ముందు వుంటారు అందుకు నిదర్శనమే నవోదయ,కేంద్రీయ విద్యాలయాలు అని కొనియాడారు, అనంతరం విద్యార్థులకు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ పుస్తకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యుమైండ్స్ సీఈవో యాసీన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బిస్మిల్లా యాసిన్ , అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెల్లవారుజాము నుండి అక్రమించుకుందాం......

- **సాండ్ బజార్లో ఇసుక మెత్తటిది దేనికి పనికిరాదు మేము మంచి ఇసుక తోలుతాం అంటున్న ఇసుక దళారులు.....**
- **అధికారుల పర్యవేక్షణ లోపమా.... ఇంకేమైనా కారణమా...**

**జనసముద్రం న్యూస్ మధిర**

మధిర పట్టణంలోని రాయపట్నం రేవు నుండి ఇసుక అక్రమ రవాణా గురువారం తెల్లవారుజాము నుండి జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ఇంద్ర మహిళలకు మిగతా కట్టుబల్లకు మార్కెట్ యార్డ్ లో చవకగా సాండ్ బజార్ ఓపెన్ చేసినప్పటికీ ఇసుక దందా యాధృచ్ఛికంగా జరగడం పలు అనుమానాలకు దావితీస్తుంది. ముఖ్యంగా



కూపన్ లేకుండా తెల్లవారుజామున నుండి పలు ట్రాక్టర్లు రేవు నుంచి ఇసుక అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులకు తెలుసా తెలియదా అనేక అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. పలుమార్లు ఇసుక అక్రమ రవాణా పై కంప్లైంట్ లు ఇచ్చినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరగడం వెనుక కారణాలు లేవా ఇంకేమైనా ఉన్నాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా దృశ్య సారించి కూపన్ లేకుండా తిరుగుతున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లను సీజేసి భారీ జరిమానా విధించి మరొకసారి అక్రమ ఇసుక రవాణా చేయాలంటే భయపడే విధంగా చిరునవ్వు ఉండాలని పోలీస్ శాఖ వారిని మైనింగ్ శాఖా వారిని తాసిల్దార్ వారిని కోరుకుంటున్నారు. (ఇసుక అక్రమ రవాణా చేసేవారు సాండ్ బజార్లో ఇసుక దేనికి పనికిరాదు అని మా ఇసుక చాలా బాగుంటుందని మాయమాటలు చెప్పి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం దీనిపైన అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు....

# జాజాల పార్వతమ్మ మృతి బాధాకరం:- రాజినేని వెంకటేశ్వర రావు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం రామంతపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జాజాల శ్రీనివాస్ యొక్క తల్లి పార్వతమ్మ మృతి చెందడం జరిగింది.బిఆర్ఎస్ డిండి మండలాధ్యక్షుడు రాజనేని వెంకటేశ్వర్రావు గురువారం రామంతాపూర్ గ్రామంలో పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ మృతి చాలా బాధాకరమని అన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకుని,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవాచారి,గొడుగు వెంకటయ్య,పున్న లింగమయ్య,బిఆర్ఎస్ డిండి పట్టణాధ్యక్షుడు గిరమోని శ్రీను,గుర్రం సురేష్,ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్,గొడుగు శ్రీశైలం, బుషిపాక రామస్వామి, జంతుక రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో ని విజయవంతం చేయండి - జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 18:**

తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి కోరారు. గురువారం పినపాక మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను



పొందాలంటే నూతన టెక్నాలజీ ని నేర్చుకోవాలని అన్నారు. ఈ తరహా ఎక్స్పోలు ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న సరికొత్త పరికరాలు, ఆధునిక సాఫ్ట్‌వేర్లు, డిజిటల్ టెక్నాలజీలను ప్రజలకు పరిచయం చేస్తాయని తెలిపారు. అలాగే సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇవి ఒక వేదికగా ఉపయోగపడతాయని అన్నారు, సెప్టెంబర్ 19 నుండి 21వతేదీ వరకు హైదరాబాద్ నగరంలోని నార్సింగ్ వద్ద ఓం కన్వెన్షన్ హాల్‌లో ఈ ఎక్స్పోను నిర్వహిస్తాయని, ఇందులో అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, దేశీయ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆధునిక కెమెరాలు, లెన్సులు, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్స్, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్లు, స్టూడియో సెటప్ మోడల్స్‌ను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని యువ ఫోటోగ్రాఫర్లు, ప్రొఫెషనల్ ఫోటో స్టూడియోలు, ఆసక్తిగల యువత ఈ ఎక్స్పోలో పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు.

# ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని.KCR గార్డెన్ లో జరిగే మాజీ కౌన్సిలర్ షానవాజ్ గారి కూతురు వివాహ వేడుకలు ముఖ్యఅతిథిగా. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**



. షాదీ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం సత్యం కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు విజయ్ గౌడ్ టౌన్ బీ ఆర్ఎస్ అధ్యక్షులు బావుండ్ల మధు మబ్బు సాయిలు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య ఆమనగల్ బీఆర్ఎస్ అధ్యక్షులు పత్య నాయక్ మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రాములు మనోహర్ రెడ్డి నరసింహారెడ్డి భగత్ సింగ్ నరసింహారెడ్డి జంగిలి ఆనంద్ బన్నీ శ్రీధర్ శ్రీనివాస్ గౌడ్ విష్ణు రామకృష్ణ మాజీ డైరెక్టర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాల రెసిడెన్షియల్ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ కు 10 నెలల నుండి జీతాలులే

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**

ఆశ్రమ పాఠశాల రెసిడెన్షియల్ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ కు 10 నెలల నుండి జీతాలు లేక మరియు ఇతర సమస్యల పైన పట్టణ కేంద్రంలో 7 రోజుల నుంచి కడ్తాల్ తలకొండపల్లి మాడుగుల ఆమనగల్ వెల్దండ పనిచేస్తున్నటువంటి వర్కర్స్ నిరవధిక సమ్మె చేస్తున్నారు ఈ సమ్మెకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు వారు చేసిన సమ్మెకు అక్కడికి వెళ్లి వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకుని వర్కర్స్ కు మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా మాజీ



ఎమ్మెల్యే మాట్లాడుతూ విదవిధ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ కు జీతాలు లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు ఇంటి నుంచి ఉదయం 6 గంటలకు హాస్టల్ కి వెళ్తే మళ్లీ రాత్రి 8 గంటలకు ఇంటికి వెళ్తారు అంత కష్టపడుతున్న వర్కర్స్ ను ప్రభుత్వం గుర్తించి వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వర్కర్స్ తో కలిసి పెద్ద ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ మున్సిపాలిటీ చైర్మన్లు శ్రీశైలం సత్యం కాటన్ మిల్లు అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ టౌన్ బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

# పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్ కం సిస్టం ఏర్పాటు...!

- **ఉద్యోగుల విధులు వేగవంతం**

**జన సముద్రం న్యూస్ : సెప్టెంబర్ 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

ఆధునికతకు అనుగుణంగా మారాలి అనే విధంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఇంటర్ కం సిస్టం ఏర్పాటు చేయబడింది.ఈ ఇంటర్ కం సిస్టం ద్వారా కార్యాలయంలోని ఉద్యోగుల మధ్య సమయం ఆదా అవుతుందని ప్రతి పనికి అటు ఇటు వెళ్లకుండా పై అధికారులు ఫోన్లో ద్వారా విషయం సేకరణ జరుగుతుందని త్వరితగతిన పనులు జరుగుతాయి.



# బీజేపీ సేవాపక్షంలో భాగంగా గోదావరి మాత, భద్ర మహర్షి విగ్రహ పరిసరాల శుభ్రతుస్వచ్ఛభారత్ శ్రమదాన్ నిర్వహణ

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న బీజేపీ సేవాపక్షం %-% 2025 కార్యక్రమాల్లో భాగంగా, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గోదావరి మాత, భద్ర మహర్షి విగ్రహ పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమం నిర్వహించ డం జరిగిందది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మా మాట్లాడుతూ కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు స్థాపించిన గోదా వరిమాత విగ్రహం భక్తులకు పురజనులకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక జీవనాధార ప్రాధాన్యత కలిగినది. అలాగే భద్రాచలంలాంటి పవిత్ర క్షేత్రంలో నది పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా మనం భవిష్యత్తు తరాల కోసం సంప్రదాయాన్ని కాపాడుతున్నా మనీ. అదే విధంగా దేశవ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు



జరుగుతున్న సేవాపక్షం ఉద్దేశం ప్రజల్లో సేవా భావనను పెంచడం. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదానం శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, శుభ్రతా డ్రైవ్‌లు, మొక్కల నాటడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదే క్రమంలో గోదావరి తీర శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో కన్వీనర్ పేరం ఉపేందర్, శేరు శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి బర్త్డే సమావేశం లో కాలే యాదయ్య



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**

చేవెళ్ల మాజీ ఎంపీ "గడ్డం రంజిత్ రెడ్డి" గారి జన్మదినం సందర్భంగా... హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" గారు

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు. నిర్వహించిన జన్నారం మండల మహేంద్రులు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18:**



ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను జన్నారం మహేంద్ర సంఘం నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు ఎం ఆర్ నర్సింగ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలని నుండి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం వరకు రెండు కిలో మీటర్ల వరకు భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. బస్టాండ్ సమీపంలోని మహేంద్ర జెండాను ఎగురవేశారు. అనంతరం మహేంద్ర సంఘం భవనంలో సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు జన్నారం మండల తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, జన్నారం ఎఫ్ డీ ఓ రామ్మోహన్, జన్నారం ఇంచార్జ్ ఎఫ్ ఆర్ ఓ సుష్మరావు, ఇంధన్ పెల్లి ఎఫ్ ఆర్ ఓ శ్రీధరచారి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీఖాన్, బిజెపి మండల అధ్యక్షులు మధుసుదన్ రావు. మహేంద్ర సంఘం మండల నాయకులు చిలువేరి నర్సయ్య, నాయకులు పిల్లి మల్లయ్య, కోడిజుట్టు రాజన్న, సూరనేని కొండయ్య, పర్ల కనకయ్య, పిల్లి నర్సయ్య , పోతు సురేష్ , సంద కృష్ణ , పర్ల శంకర్ , శనిగారపు వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించండి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి
- బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలి
- విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు ఏఐఎస్ఎఫ్ నేత లక్ష్మణ్

**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 19:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. బోనకల్ లో గురువారం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యలు విలియతాండం చేస్తుంటే ప్రభుత్వం అంటి అంటనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం విద్యారంగం పట్ల విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. విద్యారంగం పట్ల గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విద్య వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలను మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీఠమేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదేవిధంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, వంశి, మనోజ్, ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల నాయకులు సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్కతుర్తి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడాలు ప్రారంభం

- ముఖ్యఅతిథిగా జిల్లా డీఈవో డి. వాసంతి

**జనసముద్రం న్యూస్ 18 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా సెలక్షన్స్ ఎంఈఓ ఎస్ జి ఎఫ్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదువుల సత్యనారాయణ అధ్యక్షతన కార్మెల్ హైస్కూల్లో అట్టహాసంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీఈవో శ్రీమతి డి. వాసంతి హాజరై పిల్లలను క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడలు పిల్లలకు ఎంతో ముఖ్యమని క్రీడలు ఆడడం వలన మానసిక మరియు శారీరక అభివృద్ధి జరుగునని తెలియజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వలన ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రతి క్రీడాకారుడు ఈ స్థితి నుండి జిల్లా రాష్ట్ర మరియు జాతీయస్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. మండల కార్యదర్శి భోగి సుధాకర్ మాట్లాడుతూ.ఈ క్రీడలలో ఎల్కతుర్తి మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని ఇందులో అండర్ 14 మరియు 17 బాల బాలికలకు వాలీబాల్ ఖో ఖో మరియు కబడ్డీలో సెలక్షన్స్ నిర్వహించామని తెలియజేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు హనుమకొండ జిల్లా స్థాయిలో జరిగే జిల్లా పోటీలలో పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్.మనోహర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సిసి తెరిసే, పి ఆర్ టి యు టి జి జిల్లా అధ్యక్షుడు బి, రాజేశ్వరయ్య చారి, పీడీలు టీ.రాముడు, డి.ధనలక్ష్మి, ప్రభావతి, ప్రేమ్ ప్రసాద్, స్వరూప శ్రీకాంత్, కిరణ్ రావ్, పూర్ణిమ,తిరుపతి, ఉదయ్, దివ్య పాల్గొన్నారు.

# వల్భాపూర్ పాఠశాలలో గ్రంధాలయం, ప్రయోగశాల ప్రారంభం.

- విశ్రాంత ఉపాధ్యాయులు తాడూరి రమేష్ విరాళంతో గ్రంధాలయం.
- సత్యనారాయణ గ్రానైట్స్ సహకారంతో ప్రయోగశాల.
- గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు.
- జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
- పాఠశాల ప్రయోగశాలలు భవిష్యత్ శాస్త్రవేత్తల కర్మాగారాలు.
- గ్రంథాలయం, ప్రయోగశాల దాతలకు ఘన సత్కారం
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,ప్రజలు పాల్గొన్నారు.
- చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో.

**జనసముద్రం న్యూస్ 18 సెప్టెంబర్**





**ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తాడూరి రమేష్ అందించిన 50 వేల రూపాయల విరాళంతో నిర్మించిన గ్రంధాలయంను, సత్యనారాయణ గ్రానైట్స్ అందించిన 50 వేల రూపాయల విరాళంతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను దాతల సమక్షంలో ఆమె ప్రారంభించారు.ప్రసంగిస్తూ శ్రీమతి వాసంతి గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన గ్రంధాలయం ఉండాలని, ప్రతీ తరగతికి ప్రత్యేకంగా గ్రంధాలయ పీరియడ్ కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చిన్న కథల పుస్తకాలు, శతక పద్యాలతో ప్రారంభించి క్రమంగా ఉన్నత స్థాయి పుస్తకాల వరకు చదవడం అలవాటు చేసుకోవాలని ప్రోత్సహించారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తిని ఉటంకిస్తూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు.పుస్తకాలే నిజమైన మిత్రులు, అవి జ్ఞానదాహాన్ని తీర్చడమే కాకుండా విద్యార్థిని మంచి నడవడిక కలిగిన మేధావిగా మార్చుతాయని వివరించారు. ప్రయోగశాల ప్రాముఖ్యతను వివరించిన ఆమె విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో అభివృద్ధి చెందడానికి ప్రయోగశాలలు కీలకమని పేర్కొన్నారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలను ప్రయోగ పూర్వకంగా బోధిస్తే అవగాహన సులభమవుతుందని తెలిపారు.ఉపాధ్యాయులు విధిగా పాఠ్య ప్రణాళికలో ఇచ్చిన ప్రయోగాలు, కృత్యాలను చేయించాలని సూచించారు. పాఠశాల ప్రయోగశాలలు భవిష్యత్ శాస్త్రవేత్తల కర్మాగారాలు అని అభివర్ణించారు.ఈ సందర్భంగా దాతలు తాడూరి రమేష్ , సత్యనారాయణ గ్రానైట్స్ భాగస్వామి భూమయ్య ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గాభవాని, పాఠశాల చైర్మన్ నీరజ, గ్రామ మాజీ సర్పంచులు రత్నాకర్, ప్రతాప్, రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకట సుహాసిని, పద్మలత, కళ్యాణి, రమాదేవి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిలతో పాటు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ వైరు తగలడం వల్ల వ్యక్తి మృతి

**షాబాద్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**



షాబాద్ మండల పరిధిలోని ఉబ్బకుంట గ్రామంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తిరుపతి వివరాలు ప్రకారం... ఉబ్బకుంట గ్రామానికి చెందిన బుడంల చంద్రయ్య వైసు 60 సంవత్సరాలు ఉదయం పొలంకి ఎప్పటిలాగే వెళ్లి కరెంట్ షాక్ కు గురై మృతి చెందాడు. ఈ సంఘటన చూసిన అతని కుమారుడు రాజు తల్లికి సమాచారం అందించడంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యలు నిర్ధారించారాని తెలిపారు. పై ఫిర్యాదు స్వీకరించి తగు చర్యలు తీసుకోవాలని అతని భార్య కొడుకు కోరారు.

# పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**



గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి నందు గౌ. రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన పార్టీ కార్యకర్త నాగరాజు జల్లా అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రమాద బీమా మొత్తం ను అందజేశారు... అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం, పివన్ కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగరాజ జల్లా పార్టీ కి ఎనలేని సేవ చేసి అకాల మరణం పొందడం పార్టీకి తీరని లోటని... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి పార్టీ తరపున ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ను నాగరాజు జల్లా భార్య కృష్ణమ్మ జల్లాకు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అందజేశారు... ఈ సందర్భంగా నాగరాజు జల్లా వారి కుటుంబ సభ్యులు గౌ.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, .రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మాయిని లేపుకు పోయాడని తాళం వేసిన ఇల్లును ధ్వంసం.

**జనసముద్రం న్యూస్ 18 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం .**

అమ్మాయిని ప్రేమించి లేపుకుపోయాడని అబ్బాయి ఇంటికి వెళ్లి ఇల్లు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని సూరారం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, అదే గ్రామానికి చెందిన యాదవుల అమ్మాయి సింగర్ వేణి రమ్య 18 సంవత్సరాలు,



కుర్మా కులానికి చెందిన అబ్బాయి, కోడె శ్రీశైలం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అమ్మాయిని ప్రేమించి తీసుకుపోయాడని, ఆగ్రహం చెందిన అమ్మాయి తరపున బంధువులు సింగర వేణి రాజకుమార్, నితిన్, కోమల, కళ్యాణి, లచ్చులు, కుమార్, రాములు, కలిసి తాళం వేసిన ఇంటిని



తలుపులు పగలగొట్టి ఇంటిలో ఉన్న ఎల్ఈడి టీవీ, కూలర్, గొడ్డలి గడ్డపారలతో ధ్వంసం చేసినారని, తమను కూడా చంపడానికి ప్రయత్నించారని, అబ్బాయి తల్లి కోడె రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలం ఆర్నకొండ నుండి మల్యాల మండల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 50కోట్లు మంజూరు చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాగి అజయ్ రావు ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్నకొండ నుండి మల్యాల వరకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డట్లు



పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని రోడ్ల అభివృద్ధికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆర్నకొండ నుండి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి,బుర్ర గంగన్న,రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరిగంటి కరుణాకర్, మల్లేశం, పడితపల్లి కిషన్ గునుకొండ బాబు, అట్లా శేఖర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి, అశోక్, కళ్యాణ్, వినోద్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, జాని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పక్షాన పోరాడి కేటీఆర్,జాన్సన్ నాయక్ ల అభినందనలు పొందిన సాయిని ప్రసాద్ నేత!!

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం సెప్టెంబర్ 18,**
గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో భాగంగా జరిగిన అవకతవకలను ఖండిస్తూ అక్రమ అరెస్టు కాబడిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, జన్నారం మండల యువ నాయకులు,సాయిని ప్రసాద్ నేత ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఖానాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ అభినందించారు. నిన్న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలను చర్చించుటకు అఖిలపక్ష విద్యార్థి సంఘాలుగా, నిరుద్యోగులుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వెళు తున్న సందర్భంలో ప్రసాద్ నేతను ఆ సమావేశ ప్రాంగణంలో అరెస్టు చేసి అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తరలించి తన గొంతునొక్కారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మీడియాతో







మాట్లాడుతూ గ్రూప్ 1 లో జరిగిన అవకతవకల పైన స్పష్టమైన అవగాహన కలిగి సభ్యసమాజానికి తెలియజేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత కుట్రను బహిర్గతం చేస్తారనే భయంతో కనీసం రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రూప్ 1 ఉద్యోగ నిర్వహణ మరియు మూల్యాంకనం చేసిన విధానంలో జరిగిన తప్పిదాలను,దానికి సంబంధించిన ఆధారాలను నిరుద్యోగుల పక్షాన హైకోర్టుకు సమర్పించి గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయి తిరిగి పేపర్ కరెక్షన్ లేదా మెయిన్స్ ఎగ్జామ్ ను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని తీర్పునివ్వడం అనేది నిరుద్యోగులు వారి పక్షాన పోరాడిన ప్రతి ఒక్కరి విజయంగా ప్రసాద్ నేత తెలిపారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని న్యాయం కోసం బాధితులకు అండగా ఉండాలని, ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా గొంతుకుగా వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని పార్టీ పెద్దలు కేటీఆర్,జాన్సన్ నాయక్ లు ప్రసాద్ నేతకు సూచించారు.

# సందు పవన్ ఆధ్వర్యంలో ఎంపీ బాలసౌరి పుట్టినరోజు వేడుకలు.

**జనసముద్రం గుడివాడ న్యూస్ ప్రతినిధి. సెప్టెంబర్. 19.**
గుడివాడలో ఘనంగా జనసేన నేత సందు పవన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి జన్మదిన వేడుకలు.. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి జన్మదినోత్సవం సందర్భంగా గుడివాడ పట్టణం కొత్త మున్సిపల్ ఆఫీస్ నందు జనసేన నేతలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.. చేకూరి జగన్మోహన్ రావు పాల్గొన్నారు.. జనసేన నేతలు పంచకర్ల అమర్, చిరంజీవి యువత అధ్యక్షులు మేక మురళీకృష్ణ, కోనా కేశవ, తో కలిసి కేకులు కట్ చేసి కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. మచిలీపట్నం పార్లమెంటరీ పరిధి లోని నియోజకవర్గాల్లో నేడు అభివృద్ధి జరగడానికి



ఎంపీ బాలసౌరి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే ఫ్లైఓవర్ అందించిన గొప్ప నాయకుడని, గుడివాడ పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్న ప్రజా నేత అని, గుడివాడ కంకిపాడు అద్వాన రహదారికి శాశ్వత పరిష్కారంగా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ద్వారా రోడ్డు నిర్మాణంలో కేంద్ర మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడంతో గుడివాడ ప్రజల మన్నలు పొందిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతారని, అలానే గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, పార్లమెంట్ సభ్యులు బాలసౌరి ఇరువురు రామలక్ష్మణులు లాగా గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నేతల కొనియాడారు. ఎంపీ బాలసౌరి జనసేన పార్టీ లోకి వచ్చిన తర్వాత జనసేన క్యాడర్లో కొత్త ఉత్సాహం వచ్చిందని జనసేన నేతలు తెలిపారు, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనాల కోసం అలుపెరగకుండా కృషి చేస్తున్నారు అని బాలసౌరి జనసేన నేతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొదమలు గంగాధర్, పట్టణ జనసేన నాయకులు.. గాడి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, మోగసాల ఆదినారాయణ, కందికొండ దుర్గ, వంగలపూడి రాము, కొల్లూరి కిరణ్, కొట్టే శివ, కోలా రాజు, పుచ్చకాయల బుజ్జి, గరికిపాటి బాలాజీ, తూము వెంకటరత్నం, భాగి సుమంత్, సాయిన నాని, గద్దం శ్రీనివాసరావు, శేషగిరిరావు, మోహన్ రావు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వద్దే గిరి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# శక్తి యాప్ అనేది మహిళలకు రక్షణ.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకా తిరుమల లో శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ హై స్కూల్ నందు గురువారం ఉదయం శక్తి యాప్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మహిళలకు, బాల బాలికలకు మహిళ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హెూమ్ మినిస్టర్, డిజిపి శక్తి యాప్ ని ప్రారంభించారు. అందులో భాగంగా సెల్ ఫోన్ లో ప్లే స్టోర్ యాప్ లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకుని మన మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి అక్కడ ఫారం పూర్తి చేయాలి. అత్యవసర సమయంలో పనిచేసే మన బంధువుల ఫోన్ నెంబర్లు రెండు ఇవ్వాల్సి ఉంటుంది. మొత్తం ఫారం పూర్తి చేశాక నెక్స్ట్ పేజీలో ఎస్ ఓ ఎస్ బటన్ ఓపెన్ అవుతుంది ఆ బటన్ క్లిక్ చేసినప్పుడు 10 సెకండ్లు ఆడియో వీడియో రికార్డు అయ్యి శక్తి కమాండో మెంట్ సెంటర్ మన లోకేషన్ తో సహా వెళ్తుంది అక్కడి నుండి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించబడి ఎనిమిది నుండి పది నిమిషాల్లో సమస్య తీరుతుంది. ఆపదలో ఉన్న మహిళలకు, చిన్నపిల్లలకు ఇది



సహాయపడుతుంది. ఒంటరిగా ప్రయాణించే సమయాల్లో పెట్రోలింగ్ వెహికల్ వారు వచ్చి సహాయపడతారు స్మార్ట్ ఫోన్ లేనివారు కీప్యాడ్ ఫోన్ లో 112 నెంబర్ కు డయల్ చేయాలి దీనివల్ల 20 నుండి 30 నిమిషాల సమయం లో సమాచారం అందుతుంది ఇందులో మొత్తం 13 రకాల సేవలు ఉపయోగించుకోవచ్చు శక్తి యాప్ అనేది మహిళల చేతిలో డిజిటల్ ఆయుధంగా ఉపయోగపడుతుంది అని విద్యార్థులకి వివరించారు. దసరా సెలవుల్లో ప్రతి విద్యార్థి ఐదుగురికి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి ఎంతమంది ఈ యాప్ ని రిజిస్టర్ చేశారో చూపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పప్పు శేషు కుమార్ విద్యార్థులకి సూచించారు. ప్రభుత్వ పథకాలు కూడా ఇప్పటినుంచే వినియోగించుకోవడం విద్యార్థులందరికీ నేర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఎ,పి రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వం నమోదు

**కుందుర్పి, సెప్టెంబర్ 18, జనసముద్రం న్యూస్:**
మండలం లోని మండపరిషత్ ప్రాథమిక పాఠశాల కొలిమిపాళ్యంలో గురువారం యస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కే కృష్ణమూర్తి ఆద్వర్యంలో ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యలను



తెలుసుకుని జిల్లా రాష్ట్ర నాయకులు తెలియజేసి త్వరగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఎం టి ఎస్ ఉపాధ్యాయుల, డి ఇ ఓ పూల్ లో ఉన్న హిందీ,తెలుగు లాంగ్వేజ్ పండిట్స్ బదిలీల విషయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా లో ఆగిపోయిన ఆంగ్ల పాఠశాల సహాయకుల పదోన్నతులు, పిఆర్సి,, ఐ,ఆర్, డి ఎ, పెండింగ్ లో ఉన్న ఇ,యల్, పి,యఫ్,ఎపి జియల్ఐ, బకాయిల విషయాలపై ఎస్ టి యు రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి వారితో చరవాణిలో మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, రేవన్న, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్, హనుమంతప్ప,జిల్లా కౌన్సిలర్, జె.కృష్ణమూర్తి, గురుస్వామి, మంజునాథలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్ దంపతులు.

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 18**
రెండవ అన్నవరం గా ప్రసిద్ధి గాంచిన భూనీలదేవి సహిత రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించిన చింతలపూడి ఏఎంసి చైర్మన్ దుర్గాపార్వతి మధుబాబు దంపతులు. నూతనంగా ఏఎంసి పదవికి ఎంపికైన తరువాత సత్యనారాయణ స్వామి ఆలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం రెండవ కాశీగా ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయం ఆసన్నగూడెం శివాలయం లో అభిషేకాలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి దర్శనం అనంతరం రంగాపురం సర్పంచ్ ముసునూరి రామును ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు ఏఎంసి చైర్మన్ దంపతులను దుశాలవాలుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు పాల్గొన్నారు.
స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభయన్

# సొసైటీ చైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి (చిన్న బాబు ఆధ్వర్యంలో

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 18**
చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామం సచివాలయం 1 నందు ఎర్రంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి (చిన్న బాబు ఆధ్వర్యంలో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభయన్ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది మహిళలలో గుండె



జబ్బులు, మధుమేహం నోటి కాన్సర్ మరియు గర్భశయ కాన్సర్ లను పరీక్ష ద్వారా తగిన వైద్య చికిత్సలను మరియు రెఫెరల్ సేవలను అందించడం జరిగింది

# రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష
- దీక్షలో పాల్గొన్న మహిళలకు సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.17) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ లో రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు,అఖిలపక్ష నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 9వ రోజు దీక్షలో పాల్గొన్న మహిళలు కొన్నే మాధవి,ఆశ,సుభాషిని,చంద్రకళ,కోమ్మిడి శిరీష మహిపాల్ రెడ్డిదీక్షలో కూర్చున్న మహిళలకు సంఘీభావం తెలపడానికి నూతనంగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి పాల్గొని,దీక్షలో పాల్గొన్న మహిళలకు మాతృమూర్తులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తాను అని పలికిన సంగతి అందరికీ విద్యుటమే,ఘట్కేసర్ ఉమ్మడి మండల్ లో 1189 మంది రైతులకు రుణమాఫీ కాలేదని గత తొమ్మిది రోజుల నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్న,రైతులు స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ,జిల్లా ఇంకా ఇంచార్జ్ మంత్రి వారికి తమ గోడు వినిపించినారు. అయినా కానీ రైతుల కోసం రైతుల గోస విడిపించుట లేదా,రైతులకు రావాల్సిన రుణమాఫీ చేసేంతవరకు నా వంతుగా ప్రయత్నిస్తానని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,రైతు రుణమాఫీ సాధన సమితి కమిటీ సభ్యులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,రేసు లక్ష్మారెడ్డి,పన్నాల కొండల్ రెడ్డి,బొక్క స్రవంతి కృష్ణారెడ్డి,రవీందర్ రెడ్డి,గడీల సంజీవ రెడ్డి,కీసర మండలం బోగారం మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి,నాయకులు బొడిగె శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ రెడ్డి
రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సులు రాకపోవడం వల్ల అవస్థలు పడుతున స్కూల్ పిల్లలు గ్రామస్థులు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18**
పెద్దవెడు గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు,విద్యార్థులు స్కూల్ పిల్లలు అవస్థలు పడుతున్నారు
హైతాబాద్ నుండి పెద్దవేడు వయా షాబాద్ మండలం కు వెళ్లే రోడు ఇరువైపుల ఇంటర్నెట్ కేబుల్స్ కొరకు తవ్వకాలు జరిపి వాళ్ల పని ఐపోగానే ఆ తవ్వకాలని సరిగా పూడ్చకపోవడంతో రోడ్డు పెద్ద పెద్ద గుంతలు గా మారింది ఈ రోడ్ మీద ఒక్క బస్సు కూడా రావడం లేదు. రాక పోకలకు చాలా ప్రమాదంగా మారాయి,బస్సు వస్తే వేరే ఏ వాహనం వచ్చినా పోవడానికి రోడ్ ఇరు వైపులా



సైడ్ల కు జరిగే అవకాశం లేదు . వర్షం పడితే చాలు బైక్ లు వెళ్లడం కూడా చాలా కష్టంగా మారింది. కావున అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమత్తులు చేసి రాక పోకలకి మరియు మా ఊరికి బస్సు సౌకర్యం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

## ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం లో వెల్లడించిన సాగు నీటి వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షులు వెంకట గోపాల కృష్ణారావు.




గన్నవరం నియోజకవర్గ (జనసముద్రంన్యూస్)

ఈరోజున నీటిని వృధా చేస్తే...భవిష్యత్ తరాల కళ్ళల్లో నీటిని చూడవలసి వస్తుందని సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుఆళ్ళవెంకట గోపాల కృష్ణా రావు అన్నారు. ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భం గా ఈ రోజు ఉదయం విజయవాడ లోని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయం నుంచి సమాజం లో నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఇదే విషయమై అయన మాట్లాడుతూ 2003 నుంచి ప్రపంచ వ్యాప్తం గా ఇదే రోజున ప్రపంచంలో ఉన్న సమాజం లోని ప్రజలందరూ నదులు, వాగులు , చెరువులు , వంకలు తదితర నీటి వ్యవస్థలను పర్యవేక్షిస్తూ నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు అందరు నీరు అనేది సామజిక ఆస్తిగా భావించాలని ప్రపంచం లో ఎక్కడైనా అందుబాటులో వున్న నీటిలో 97 శాతం సముద్ర జలాలుగా ఉప్పుతో నిండి ఉంటుందని ఒక్క శాతం అంటార్కిటికా , హిమాలయాలవంటిమంచు వ్యవస్థలలో ఉంటుందని కేవలం రెండు శాతం మాత్రమే మానవుల వ్యక్తి గత అవసరానికి,వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉంటుందని, అందుబాటులో ఉన్న నీటిలో 70 శాతం వ్యవసాయానికి 22 శాతం పరిశ్రమలకు 8 శాతం వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటున్నామని... ఉదాహరణకు కేజీ బియ్యం తయారుకావడానికి 3 వేల లీటర్లు నీరు అవసరం అని , కేజీ గోధుమలు తయారుకావడానికి 1500 లీటర్ల నీరు అవసరం అని, కేజీ మాంసం తయారు కావడానికి 10,000 లీటర్ల నీరు అవసరం అని కేజీ ఉక్కు తయారు కావడానికి 40,000 లీటర్ల నీరు అవసరం అని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇదే స్ఫూర్తి తో 2015 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భారత దేశం లో మొట్టమొదటి సారిగా "నీరు-ప్రగతి" కార్యక్రమాన్ని చేపట్టి నవ్యాంధ్రలోని 665 మండలాల్లో గ్రామాల వారీగా , మండలాల వారీగా , జిల్లాల వారీగా నీటి లభ్యత అవసరం, మిగులు , కొరత తదితర విషయాల మీద సమగ్ర సర్వేచేసి పుస్తక రూపంలో నీటి సంఘాల అధ్యక్షులకు, రైతులకు ఇవ్వటం జరిగిందని అప్పటి సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా నీటి అవసరం 2750 టీఎంసీలు అవసరం ఉండగా పైనుంచి వచ్చే నదులు , భూగర్భం, చెరువులలో 2235 టీఎంసీలు అందుబాటులో ఉండి, 515 టీఎంసీలు కొరత ఉందని తేలిందని, దీనిని అధికమించడానికి నీరు ప్రగతిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పదమూడు జిల్లాలో నీటి సంరక్షణ అవగాహనా సదస్సులు నిర్వహించి 2015 నుంచి 2019 వరకూ చిన్న నీటిపారుదల , గ్రామీణ అభివృద్ధి , అటవీశాఖల నుంచి 18,000 కోట్లు వెచ్చించి సమాజంలోని నీటి సంఘాల ప్రతినిధులను, రైతులను , ప్రజలను భాగస్వాములుచేసిచెరువులపూడికతీత,పంటకుంటల నిర్మాణం, చెక్ డ్యామ్ ల నిర్మాణం , కాల్వల పూడికతీత , గొలుసుకట్టు చెరువుల నిర్మాణం తదితర జల సంరక్షణ చర్యలు చేపట్టడం వలన రాష్ట్ర వ్యాప్తం గా 98 కోట్ల ఘణపు మీటర్ల మట్టిని పూడికతీయటం వలన 90 టీఎంసీలు భూగర్భ జలాలుగా మార్చబడి 6.75 లక్షల ఎకరాల ఆయకట్టు అదనంగా రాష్ట్రవ్యాప్తం గా సాగులోకి వచ్చిందని వివరించారు.

ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భంగా సమాజంలోని జలవనరుల శాఖ ఇంజనీర్లు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు నీటిని వృధా చేయకుండా చర్యలు తీసుకొని భావి తరాలకుకూడా నీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## భారతి ఫౌండేషన్ సంస్థ చేరవేసిన సేవలు బేష్

-భారతి ఫౌండేషన్కు సంస్థకు జాతీయ పురస్కారం.
-సహాయ దాతలు, ఇతర సమస్యల వ్యవస్థాపకులు కు, మా ట్రస్ట్ సభ్యులకు ఈ పురస్కారం అంకితం.
- తమ సంస్థకు పురస్కారం రాగ, బాధ్యత, జవాబుదారితనం మరింత పెంపు.
-మా సంస్థ చే మరిన్ని సామాజిక సేవలను విరివిగా చేరవేస్తాం.

కుందుర్పి, సెప్టెంబర్ 18,జన సముద్రం న్యూస్:

భారతి ఫౌండేషన్ సంస్థ గ్రామస్థాయి నుంచి సంస్థను ప్రారంభించి అనంతపురం జిల్లా స్థాయిలోనే పౌరులకు అనేక సామాజిక సేవా కార్యక్రమం చేపట్టడం బేష్ అని జాతీయ పురస్కారం నిర్వహించిన నిర్వహకులు పేర్కొన్నారు.

తొలుత బెలుగుప్ప మండల పరిధిలో ప్రారంభంమై రాయదుర్గం, కళ్యాణదుర్గం,కుందుర్పి,ఇలా అనంతపురం, జిల్లా స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి భారతీ ఫౌండేషన్కు సంస్థ చేరవేస్తుంది.

ఈ క్రమంలోనే బుధవారం భారతి ఫౌండేషన్ సంస్థకుజాతీయపురస్కారంలభించిందనినిర్వాహకులు తెలిపారు.

ఈ నేపథ్యంలో బుధవారం విజయవాడలో మదర్ ఆర్గనైజేషన్ వాళ్లు వివిధ రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్న సంస్థలను గుర్తించి జాతీయ పురస్కారాలను ప్రధానం చేసిందిన్నారు,

ఈ కార్యక్రమంలో భాగంగా భారతి ఫౌండేషన్ సేవాలను గుర్తిస్తూ అంబేద్కర్ జాతీయ పురస్కారాన్ని సీనియర్యాక్టర్ ,పృధ్వి రాజ్ ,యాక్ట్రెస్ హీరోయిన్స్ రంజిత షిండే, శ్రీలీలా అతిథిగా పాల్గొని వారి అమృత హస్తాల మీదుగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రణవ్ సాయిను ఘనంగా సన్మానిస్తూ పురస్కారం అందించారు,

ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, ప్రణవ్ మాట్లాడుతూ. మేము చేస్తున్నటువంటి అనేక సామాజిక సేవలకు సంబంధించి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకారం అందించిన దాతలకు,



ఇతర సంస్థ వ్యవస్థాపకులకు, మా సంస్థ సభ్యులకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్టు తెలిపారు, ఇంతవరకు నేను చేసిన అన్నదానము, రక్తదానం, యాచకులకు నిరాశరాయులకు వస్త్రాల పంపిణీ, గర్భిణీ ప్రమాద బాధిత , తల సేమియా పిల్లలకు రక్తదానం, అవయవ దానం పై అవగాహన వంటి ఆదర్శమైన సేవలకు మా యువత, మిత్ర బృందం సహకారంతో కార్యక్రమాలు చేసామని చెప్పారు, రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సహకరిస్తారని ఆశిస్తూ ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలును ఆయన తెలిపారు..

ఈకార్యక్రమంలోమదర్ఆర్గనైజేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వస్త్ నారి సా శక్త పరివార్ అభియాన్ కార్యక్రమం - బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అన్న సంతర్పణ.

కుందుర్పి, సెప్టెంబర్ 18,జనసముద్రంన్యూస్:

దేశవ్యాప్తంగా స్వస్త్ స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జనుల మధ్యన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఆ క్రమంలో భాగంగా మండల కేంద్రమైన కుందుర్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళలకు క్యాన్సర్, అధ్యాయ వంటి దీర్ఘకాలిక రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్త కోసం స్కానింగ్ పరీక్షలు, కిషోర్ బాలికలకు రక్తహీనత రాకుండా హేమూ గ్లోబిన్ పరీక్షలను 45 సంవత్సరాలు పైన వయస్సు అబ్బుబారికో రక్తపోటు చక్కెర వ్యాధి, స్కిన్నింగ్ పరీక్షలు నిర్వహించి, వారికి ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదినారాయణ, గంగాధర్, భాస్కర్, శివశంకర్, లు పాల్గొని ప్రసంగించారు. వైద్య ధికా రులు తగు సూచనలు



చేసే అవగాహన కల్పించారు. హెచ్ఐవి వ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పందన. సంస్థలు రిడ్స్, చైల్డ్ ఫండ్, సంస్థ సిబ్బంది పాల్గొని నిశితంగా వివరించారు. ఐసిడిఎస్ సూపెర్వైసోర్ ఓబులమ్మ, అంగన్వాడి వర్కర్స్ పాల్గొని, పౌష్టికాహారం గురించి వివరించారు. మొత్తం 110 మంది లబ్ధిదారులకు వైద్య చికిత్స సేవలు




అందించారు. పై కార్యక్రమంలో వైద్య అధికారులు, డాక్టర్, తరుణ సాయి, సోమేశ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు బిజెపి నాయకులు గంగాధర్ కార్యక్రమంలో హాజరు ఐనా ప్రజలకు మరియు సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

## నూతన డైరెక్టర్లు పారదర్శకమైన సేవలు అందించాలి : సీఈవో బిచ్చన్న.



జన సముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 18:.

బీటీపీఎస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ కు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు ఆ సొసైటీసభ్యులకుపారదర్శకమైనసేవలుఅందించాలని బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న సూచించారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 రీజినల్ కమిటీ నుండి క్రెడిట్ సొసైటీ కి నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు దాసరి వీరమణి, సిద్ధల హుస్సేన్ లు బిటిపిఎస్ కర్మాగారం లో గురువారం లో చీఫ్ ఇంజనీర్ ను కలిశారు.

ఈ సందర్భంగాఆయనడైరెక్టర్లకుపలు సలహాలు, సూచనలు చేశారు.

బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలనిఆకాంక్షించారు. ఉద్యోగుల అభ్యున్నతి పై మాట్లాడుతూ వారి సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాతినిధిస్తుందని చెప్పారు. అంకితభావం తో పని చేస్తూ కర్మాగారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు చీఫ్ ఇంజనీర్ని సన్మానించారు ఈ కార్యక్రమంలో టి ఎస్ పి ఈ యు -1535 రీజన్ అధ్యక్షుడు వి. ప్రసాద్, ప్రధానకార్యదర్శిఆర్.రామచందర్,వర్కింగ్ప్రెసిడెంట్లు ఎం.రాజ మనోహర్, ఎస్ డి . రఫీ,ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, పిల్లి మల్లయ్య నాయకులు తోట గోపి, వీరబాబు,నరసింహారావు, వింజమూరు మురళి, పి. పుల్లారావు మహిళా నాయకురాలు రమ, రమణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆది"కి శుభాకాంక్షలు తెలియజేసి సీఎం రేవంత్ రెడ్డి ..!!

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 18
రాజన్న సిరిసిల్ల జిల్లా ,వేములవాడ

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి జన్మదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిహృదయపూర్వకశుభాకాంక్షలుతెలియజేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆది శ్రీనివాస్ గారి అధికారిక నివాసానికి పూల బొకే, బర్త్ డే గ్రీటింగ్స్ పంపి, ఆయనకు ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.



## జిలుగుల గ్రామవాసి ఆరేపల్లి రాజుకు బెస్ట్ టీచర్ అవార్డు.




జనసముద్రం న్యూస్ 18 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన అరపెల్లి రాజు(సన్నాఫ్ మల్లేష్) గంభీరావుపేట్ మండల స్థాయి బెస్ట్ టీచర్ కాంపిటీషన్‌లో ప్రతిభ కనబరుచుతూ విజేతగా నిలిచారు. విద్యారంగంలో కృషి, విద్యార్థులలో స్ఫూర్తి నింపే బోధనా పద్ధతులు, సమాజానికి అందిస్తున్న సేవలను పరిగణలోకి తీసుకొని మండల స్థాయి కమిటీ ఈ గౌరవాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆరేపల్లి రాజు మాట్లాడుతూ..ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం నా వంతు కృషిని కొనసాగిస్తానను అని తెలిపారు. జిలుగుల గ్రామ ప్రజలు, విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు రాజు విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు మరింత ప్రోత్సాహం పొందాలని వారు అభిలషించారు.

## విద్యార్థులకు ఎనిమియా పరీక్షలు

జగిత్యాల సెప్టెంబర్ 18 జనసముద్రం న్యూస్ జిల్లా

జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపూర్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉచితంగా ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మెడిసిన్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, కోశాధికారి డాక్టర్ సుధీర్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శ్రీలత, డాక్టర్ సుమన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు




నరేందర్ పిఆర్టియుటిఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూరకాయలు అమ్ముకొనే మహిళను మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా చేసిన కూటమి ప్రభుత్వం



జనసముద్రంన్యూస్,తేదిసెప్టెంబర్ 18

అల్లూరి జిల్లా చింత పల్లి మార్కెట్ యార్డ్ కమిటీకి సంబంధించి పాడేరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారాలు చేసారు ఇందులో భాగంగా ఒకప్పుడు కూరగాయలు అమ్ముకొనే మహిళ కిలో ఊర్మిళ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా, వైస్ చైర్మెన్ గా యస్వంత్ మరియు 13 మంది డైరెక్టర్ల తో ఈ రోజు ప్రమాణస్వీకారం చేసారు,

అలాగే పార్టీలో కష్టపడిన వారికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు కూడా వారికి అండగా ఉంటుందని, అలాగే అధిష్టానం నిర్ణయం ప్రకారమే ఈ సభ్యులకు పదవులు ఇవ్వడం జరిగిందని, వచ్చే స్థానిక ఎన్నికలలో అందరం కష్టపడి మన పార్టీ గెలుపుకోసం పోరాడాలని

ఈ సందర్భంగా పాడేరు టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడడం జరిగింది,

ఈ ప్రమాణస్వీకారానికి చింతపల్లి మండలం, జికెవీధి మండలం, కొయ్యూరు మండలం నుంచి కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని చౌడుపల్లి మార్కెట్ యార్డ్ నుంచి చింతపల్లి హనుమాన్ జంక్షన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం





- సిద్ధవటం లో ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతానికి కృషి చెయ్యాలి,,
- అతి త్వరలో అన్ని సమస్యకు పరిష్కారం అవుతాయి,,
- ప్రతి పంచాయితీ నీ ప్రత్యేక దృష్టి సారిస్తాం,,
- కష్టపడే వారికి అండగా ఉంటా,,

రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 18 జన సముద్రం న్యూస్.

సమైక్యంగా ఉంటే టీడీపీ కి తిరుగులేదు,,
ప్రతి ఒక్కరి బయోడేటా అధిష్టానం వద్ద ఉంది,,,
ఒక నెలలో ప్రతి కార్యకర్త సమస్యలు పరిష్కారం చూపుతాం,,
అధికారులు ప్రజలు నాయకులు తో కలిసి పని చెయ్యాలి,,,
ప్రతినాయకునికిపనితీరుఆధారంగాప్రాధాన్యతకల్పిస్తాం,,
అధికారంలో ఉన్నాం,అందరిని కలుపుకు వెళ్ళాలి,,
రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పని చెయ్యాలి,,
పార్టీబలోపేతానికికృషి చెయ్యండి,నేను అండగా ఉంటా,,
సిద్ధవటం టిడిపి శ్రేణులకు రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు హామీ తో కూడిన దిశానిర్దేశం.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వారి గో సంరక్షణ శాలకు దాణా దాత.

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18
ద్వారకాతిరుమల ప్రతినిధి. ఏలూరు జిల్లా

ప్రముఖ పుణ్యక్షేత్ర మైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గో సంరక్షణ శాల కి దాణా మూలపాడు వాస్తవ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు అనే భక్తుడు 11 టన్నుల గో దాణా ను విరాళముగా గురువారం నాడు శ్రీ స్వామివారి గోశాల అధికారులకు లారీ ద్వారా తీసుకుని వచ్చి అందజేశారు .

ఇది 5 వ సారి అని గోశాల అధికారులు తెలిపారు.



దాతను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను అందజేసిన లంకా సత్యనారాయణ.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారక తిరుమల మండలం లోని ఐ యస్ రాఘవపురం గ్రామం లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలు మేరకు రాఘవరాజు అనసూయ కి మంజూరు అయిన 30వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ అందజేశారు.
ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎ యమ్ సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,జి. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ లేగల మహంకాళి, గ్రామ సర్పంచ్ కస్సే శ్రీహరి, జాజులకుంట పార్టీ అధ్యక్షులు సాయిల రమేష్, రేగంటి వినోద్,స్థానిక నాయకులు, తదితరులున్నారు.

# స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాన్ని ప్రారంభించిన లంక సత్యనారాయణ.



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల మండలం లో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్వస్తి నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సిహెచ్. పోతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జి. యజ్ఞ శ్రీ ఆధ్వర్యంలో గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు గురువారం ఉదయం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ ,గ్రామ సర్పంచ్ కాస్సే శ్రీహరరావు,సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
లంక సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలే ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది, ఆరోగ్యకరమైన కుటుంబమే బలమైన సుసంపన్న దేశానికి పునాది. ఇంటి ఆహారపు అలవాట్లు ,వంటకాలు ,పరిమితి నియంత్రణ ,కుటుంబ వ్యాయామం మరియు నిరంతరం ఆరోగ్య పరీక్షల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున స్థానిక డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు, పాల్గొని బీపీ, షుగర్, రక్తహీనత, పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు మేరకు మందులు తీసుకున్నారు. అనుమానిత కేసులను ప్రాథమిక క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు కూడా నిర్వహించారు.
ఈకార్యక్రమంలోతీగల మహంకాళి, సాయిల రమేష్, సిహెచ్పోతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానికఅంగనవాడిసిబ్బంది,తదితరులున్నారు.

# ఆరుకు ఎంపీ తాతయ్య పెద్ద కర్మ,, కార్యక్రమం సన్యాసమ్మ పాలెం హుకుంపేట పేట మండలంలో

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 18

అల్లూరి సీత రామ రాజు జిల్లా హుకుంపేట మండలం సన్యాసమ్మ పాలెం లో అరకు ఎంపీ గుమ్మ తనుజరాని యొక్క తాతయ్య పెద్దకర్మ కార్యక్రమనికి హాజరైన అరుకు మాజీ శాసనసభ్యులు చెట్టి పాల్గుణపెదబయలు జెడ్పిటిసి కూడా బొంజు బాబు పెదబయలు Ex ఎంపీపీ చల్లంగి ఉమామహేశ్వరరావు గోమంగి మాజీ సర్పంచ్ పాంగి సింహచలం వైయస్సార్సీపి విద్యార్థి విభాగ కార్యదర్శి కొమ్మ అనంతపద్మనాభం గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ వైసీపీ యూత్ లీడర్ గంపరాయి రవి వర్మ



ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# స్వస్థనారి సశక్తు పరివార్ అభయాన్ అంచులవారి పాలెంలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్



(జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 18) (రాజుపాలెం ):

మండలం అంచుల వారి పాలెం గ్రామంలోలిస్వస్థనారి సశక్తు పరివార్ అభయాన్ గ్రామ పెద్దలు అంచుల నరసింహారావు తోట నరసయ్య వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ మోడీ జన్మదిన పురస్కరించుకొని మన గ్రామానికి వైద్య బృందం వచ్చి స్త్రీలకు సంబంధించిన అన్ని వ్యాధులకు పరీక్షలు చేసి చికిత్స అందిస్తారుకావున అందరు వినియోగించుకోవాలని తెలియపరిచినారు డాక్టర్ పాల్ రవి మాట్లాడుతూ తమ సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి మాట్లాడుతూ స్త్రీలకు సంబంధించిన వ్యాధులను వాటి నివారణ గురించి తెలియ పరిచినారు మరియు డాక్టర్ కాంచన దినచర్య రుతు చర్య యొక్క ప్రాముఖ్యత తెలియపరిచి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. తదుపరి యోగా టీచర్ల చేత అక్కడికి వచ్చిన వారికి యోగా యొక్క ప్రాముఖ్యత మరియు యోగాసనాలు వేసి చూపించడం జరిగింది. యోగా టీచర్లు రమేష్ వెంకటరమణ ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ జిలాని. సిహెచ్ఓ శిరీష' ఏఎన్ఎంలు మల్లేశ్వరి మస్తాన్ బి నాగమణి ఆశాలు అంజలి కోటేశ్వరి మాధవి జయ నారాయణమ్మ అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ వైద్య శిబిరాలు

కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 18

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోగల రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ కార్యక్రమం కింద మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడనున్నాయి. “ఆరోగ్యవంతమైన మహిళ – శక్తివంతమైన కుటుంబం” అనే నినాదంతో ఈ రెండు వారాల పాటు సమగ్ర ఆరోగ్య ప్రచారం మరియు సేవా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ శిబిరాల లక్ష్యం మహిళల




ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మరియు అవసరమైన వైద్య సేవలను లక్ష్యమని,రాజేంద్రపాలెం పిహెచ్‌సిలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని, ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హేమంత్ కుమార్, సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ భాగ్యవతి, హెచ్‌వి లక్ష్మి,భూలోక,హెల్త్ అసిస్టెంట్లు, ఎమ్ఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆరోగ్య బృందం సూచించింది.

# పోషణ్ మహా 2025 కార్యక్రమం బంగారంపేట అంగన్వాడీలో అవగాహన సదస్సు

కొయ్యూరు,జనసముద్రం న్యూస్, తే ది సెప్టెంబర్18

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,బంగారంపేట అంగన్వాడీ కేంద్రంలోపోషణ్ మహా 2025 కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు,బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపుపిల్లలకు పోషకాహారం,ఐసిడిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) ద్వారా అందించే సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి) దేవమణి నిర్వహించారు. పోషణ్ మహా కార్యక్రమాలు సెప్టెంబర్ 17, 2025 నుంచి అక్టోబర్ 16, 2025 వరకు దేశవ్యాప్తంగా జరగనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారం మరియు ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడం,కల్మషణ (మాల్‌న్యూట్రిషన్) సమస్యలను తగ్గించడం లక్ష్యంగా ఉంది. గర్భిణీలు మరియు చిన్నారులకు అందే పోషకాహారం,ఐసిడిఎస్ సేవలు గురించి వివరంగా చర్చించారు.



ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కనకమాలక్ష్మి,విజయలక్ష్మి, సత్యవతి,రామలక్ష్మి,బాలామణి,బిపిసి సోమశేఖర్, ఎం ఎల్ హెచ్ పి వెంకటలక్ష్మి, ఎం ఎస్ కె మణి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజుబాబు తదాదరణలో పాల్గొన్నారు. ఈ సంస్థాగత సభ్యుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.

# పదోన్నతులు కల్పించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె



గోకవరం. జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రిజిస్టర్ నెంబర్ 59/86 పిలుపు మేరకు గోకవరం మండలం తహశీల్దారు కార్యాలయం వద్ద గోకవరం మండలం లోగల గ్రామ రెవెన్యూ సహాయకులు గురువారం సమ్మె చేపట్టారు. గ్రామ రెవెన్యూ సహాయకులలో అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని,గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ లేదా ప్రస్తుత నిత్యావసర సరుకుల ప్రకారం కనీస జీతం 26000/- వేతనం ఇవ్వాలని ,
గ్రామ రెవెన్యూ సహాయకుల నామినీలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని
మరియు రెవెన్యూ శాఖలో ఖాళీ అయిన అటెండర్ నైట్ వాచ్మెన్ మరియు డ్రైవర్ పోస్ట్ లను త్వరితగతిని
మా వీఆర్ఏలతో భర్తీ చేయాలనిసదరు సమ్మె నందు నినాదాలు చేస్తూసమ్మె నిర్వహించారు.

# రెండు మండలాలను విజయవాడలో కలపండి : యార్లగడ్డ

గన్నవరం నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్)సెప్టెంబర్ 18:

తాగునీరు,చెత్తసమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గన్నవరం, విజయవాడ రూరల్ మండలాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వానికి కోరారు. గురువారం ప్రారంభమైన రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లోయార్లగడ్డపలుసమస్యలనుప్రస్తావించారు .ప్రకాశం బ్యారేజీకి కూతవేటు దూరంలో ఉన్న గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం లో ఉన్న తొమ్మిది గ్రామాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ తొమ్మిది గ్రామాల్లోని నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాలవ్డ్ సాలిడ్స్ ) 2 వేల నుండి 3 వేల వరకు ఉందని ఈ నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించడం సురక్షితం కాదన్నారు.
ఈ గ్రామాలకు తాగునీటి అందించేందుకు విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో రూ.2500 కోట్లతో చేపట్టిన పథకం వల్ల



ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు.
దీనికి ప్రత్యామ్నాయంగా కరెన్సీ నగర్ వరకు ఉన్న తాగునీటి పైపులైను ను ముందుకు పొడిగిస్తే ఈ గ్రామాల ప్రజలకు తక్కువ ఖర్చుతో కృష్ణానది నీటిని అందించవచ్చునియార్లగడ్డ సూచించారు.
విజయవాడ నగర ప్రజలతో సమానంగా పన్నులు చెల్లిస్తూ సరైన వసతులు లేక ఈ తొమ్మిది గ్రామాల్లోని ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించాల్సి వస్తుందని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చెత్త సమస్య రోజురోజుకీ తీవ్ర రూపం దాలుస్తుందని దీని పరిష్కారం కోసం గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను, గన్నవరం మండలాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని శాసనసభ ద్వారా సంబంధిత మంత్రికి యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఏళ్ళ తరబడి ఓకే చోట పనిచేస్తున్న పిఏసిఎస్ కార్యదర్శులను బదిలీ చేయాలని గత అసెంబ్లీ సమావేశాల్లో కోరితే ఇంతవరకు స్పందించలేదని వీరిని బదిలీ చేసే ఆలోచన ప్రభుత్వానికిఉందా లేదా అని సూటిగా ప్రశ్నించారు. విజయ డయిరీ బాపులపాడు మండలంలో నిర్మించిన కామధేనుప్లాంట్లోజరిగిన అక్రమాలకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేసి విచారణ కోరితే విచారణ జరిపిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదని విచారణ జరిపి బాధ్యులపై చర్యలుతీసుకుంటారాలేదాఅనియార్లగడ్డ నిలదీశారు.

# అసెంబ్లీలో ఉద్యోగుల సమస్య ల పై చర్చ జరగాలి

**-నల్లపల్లి విజయ్ భాస్కర్.**
**-రాష్ట్ర అధ్యక్షులు**
**-ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్.**

కుందుర్పి, సెప్టెంబర్ 18,జన సముద్రం న్యూస్:

ఈనెల 18నుండి జరుగుతున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలో ఉద్యోగుల ఆర్థిక బకాయిల పై చర్చ జరిగి, పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు ,నల్లపల్లి ,విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.
గురువారం నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ. 11 వ పి,అర్సి గడువు 2023 జులై తో ముగిసినా ఇప్పటివరకు 12 వ పి ఆర్సి ఛైర్మన్ ను ఏర్పాటు చేయకపోవడం, ఇంటీరియం రిలీఫ్ ఐ,ఆర్ ప్రకటించకపోవడం సరైనది కాదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇప్పటి వరకు ఉద్యోగులకు నాలుగు డి ఎ ,కరువు భత్యం లు మంజూరు చేయకపోవడం, 11 వ ,పి ఆర్ సి బకాయిలు, సరెండర్ లీవ్, పి ఎఫ్, ఎ పి జి ఎల్ ఐ బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంంట్రిబ్యూటరీ పెన్షన్ పై చేసి అందరికీ ఆమోదయోగ్యం అయిన నిర్ణయం తీసుకుంటాం అని మానిఫెస్టోలోపెట్టిఇప్పటి వరకు స్పందించకపోవడం, ఆరోగ్యమస్తు పథకం నుండి ఉద్యోగులను మినహాయించడం విచారకరం అన్నారు.
విద్యాశాఖ అధికారుల అశాస్త్రీయ నిర్ణయాలైన నూతన మూల్యాంకన పద్ధతులు, యాప్ ల భారం వల్లఉపాధ్యాయులుబోధన కు దూరం అవుతున్నారని




అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం వల్లచాలీచాలనిజీతాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై అసెంబ్లీ లోచర్చించిపరిష్కారంచూపాలనిప్రభుత్వాన్ని కోరారు.

# స్త్రీ యొక్క ఆరోగ్యమే కుటుంబానికి బలం

## స్వస్ట్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు జ్యోతుల లక్ష్మి దేవి

గోకవరం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18

స్త్రీ యొక్క శక్తి కుటుంబానికి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని టిడిపి మహిళా నాయకురాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. బుధవారం నాడు గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జరిగినటువంటి స్వస్తినారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
జ్యోతి ప్రజ్వలన ఆమె ప్రారంభించారు. మహిళలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అందిస్తున్నటువంటి వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, టీబీ పేషెంట్లకు లక్ష్మీదేవి చేతుల మీదగా పౌష్టికాహారం అందించారు.
ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.





స్త్రీలకు ప్రత్యేకించి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సదుపాయం అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఎంతో పటిష్టంగా ఉంటుందని, తద్వారా సమాజానికికూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా వైద్యాధికారి పద్మ మాట్లాడుతూ మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడానికి ముందస్తుగా కొన్ని ముఖ్యమైన పరీక్షలు నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని , వివిధ రకాల వైద్య నిపుణులు గోకవరం ఆస్పత్రికి రావడం జరిగిందన్నారు. ఎన్ సి డీ స్క్రీనింగ్,క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, గర్భిణీ సంరక్షణ (ఏఎన్ సి), టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్ మరియు మాసిక పరిశుభ్రత, ఏబి డీఎం కార్డులు జారీ, టీబి స్క్రీనింగ్ టెస్టులు, మహిళల కోసం ప్రత్యేకవైద్యపరీక్షలుఅందించడంజరుగుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యాలు రామలక్ష్మి మాట్లాడుతూ ఏబీడీఎం కార్డుల పేషెంట్లకు అందించడం జరుగుతుందని , ఆధార్ కార్డు లింక్ తో ఈ కార్డు నమోదు చేయబడుతుందని, వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను కార్డు ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ను సన్మానించిన యాదవ్ సంఘ నాయకులు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న అటవీ శాఖ డైరెక్టర్ యర్రగోల్ల రెడ్డెయ్య యాదవ్

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 18

గురువారం నాడు లక్కిరెడ్డి పల్లె మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ డాక్టర్ ఎస్ ఏం డి షఫీ నాయక్ నీ మర్యాదపూర్వకంగా కలసిన లక్కిరెడ్డి పల్లె మండల యాదవ సంఘాల నాయకులు వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ని క్రితం లాగా కాకుండా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి బాగా అభివృద్ధి చేయాలని కోరారు అనంతరం చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ ను దృశ్యాలువతో సన్మానించి పూల బుకే అందచేశారు ఈ కార్యక్రమంలో



అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ తెల్లగొల్లారెడ్డి యాదవ్, గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు నాగిరెడ్డి, యాదవ



సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు